నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

బుధవారం 13 డిసెంబర్ 2023 | WEDNESDAY, DECEMBER 13, 2023 | ADILABAD | పేజీలు : 8 PAGES




పొగమంచులో వెళ్తున్న కూరగాయల వ్యాపారి



తలమడుగు మండలంలోని దేవాపూర్‌లో చలిమంట కాగుతున్న వృద్ధుడు, చిన్నారులు

..మధ్యపేజీలో

## వణికిస్తున్న చలి

- పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- గ్రామాల్లో చలిమంటలు



కడెంలో రాస్తారోకో నిర్వహిస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

## సర్కారోళ్లే న్యాయం చేయాలి

- ఉచిత బస్ ప్రయాణంతో ఉపాధి కోల్పోయాం
- ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకోలు
- టాటా ఏస్, ఆటో, జీప్ డ్రైవర్ల డిమాండ్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు.. రాస్తారోకోలు

..వివరాలు 2లో

రాస్తారోకో సందర్భంగా నిలిచిన వాహనాలు



విరగ కాసిన టమాట



టమాటను తెంపి బాక్సుల్లో నింపుతున్న రైతులు, కూలీలు



## కూరగాయల పంట.. లాభాలు ఇంట..

### సిద్ధులకుంట రైతన్నలకు సిరులు కురిపిస్తున్న సాగు

- ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్న రైతులు
- ఆదర్శంగా నిలుస్తున్న గ్రామస్తులు
- ఒక్కో పంటకు రూ.2 లక్షల వరకు లాభం

**మార్కెట్‌లో నిరంతరం కూరగాయలకు** మంచి డిమాండ్ ఉంటుంది. ప్రతి కుటుంబానికి యేడాదిలో 365 రోజులు కూడా వెజిటేబుల్స్ అవసరం. ఇందుకు అనుగుణంగా కొందరు రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేస్తూ.. అధిక లాభాలు గడిస్తున్నారు. యేటా కార్తీక మాసం, అయ్యప్ప స్వాముల దీక్షలను దృష్టిలో పెట్టుకొని ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో అధికంగా వేస్తారు. ఇందుకు ఆదర్శంగా నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని సిద్ధులకుంట గ్రామ రైతులు నిలుస్తారు. వీరు సంప్రదాయ పంటలైన పసుపు, వరి, మొక్కజొన్న, సోయా, పత్తితోపాటు టమాట, కొత్తిమీర, బీర, వంకాయ, మిరప వంటి కూరగాయలు సాగు చేస్తున్నారు. వీటికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో అధిక ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. ఒక్కో రైతు ఒక్కో సీజన్‌లో విభిన్న కూరగాయలు సాగు చేస్తూ ఖర్చులు పోనూ రూ.2 లక్షల వరకు ఆదాయం పొందుతున్నాడు.

- నిర్మల్, డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ)

..మధ్యపేజీలో

## పులి దడ

### పక్క రాష్ట్రాల నుంచి పెరిగిన రాకపోకలు

- యేటా ఇదే సీజన్‌లో దాడులు
- మూడేళ్లలో ముగ్గురిపై పంజా..
- 70కిపైగా మూగజీవాల మృత్యువాత
- పత్తి తీసే సమయాల్లోనే ఎక్కువ ఘటనలు
- తాజాగా.. కాగజ్‌నగర్ రేంజ్ పరిధిలో పశువుల కాపరిపై..
- అటవీ గ్రామాల్లో అధికారుల అవగాహన
- అప్రమత్తంగా ఉండాలని సూచన

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా** అడవుల్లోకి పులుల రాకపోకలు పెరుగగా, సమీప గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ప్రధానంగా నవంబర్, డిసెంబర్, జనవరి మాసాల్లో అవి సంగమించే సమయం కావడంతో తోడు కోసం వెతికే క్రమంలో దాడులకు పాల్పడుతుండగా, గత మూడేళ్లు.. ఇదే సీజన్‌లో అనేక ఘటనలు చోటు చేసుకున్నాయి. ముగ్గురిపై పంజా విసిరి పొట్టన బెట్టుకోవడంతో పాటు 70కి పైగా మూగజీవాలను హతమార్చాయి. తాజాగా.. మంగళవారం కాగజ్‌నగర్ రేంజ్ పరిధిలో పశువుల కాపరిని గాయపర్చడం.. దడ పుట్టిస్తున్నది. ఈ నేపథ్యంలో అధికారులు పల్లెల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

- కుమ్రం భీం ఆసిఫాబాద్ (నమస్తే తెలంగాణ)/పెంచికల్‌పేట్, డిసెంబర్ 12



కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ : పులి దాడిలో గాయపడిన గులాబ్ దాస్ నుంచి వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

- ఇంటర్ విద్యతో ఉన్నత చదువులకు అవకాశం
- బీసీ రెసిడెన్సియళ్లలో 3320 మంది విద్యార్థులు



ఆదిలాబాద్‌లోని మహాత్మా జ్యోతి బా పూలే విద్యాలయం

## పేద విద్యార్థులకు వరం.. రెసిడెన్షియల్ స్కూల్స్..

.. మధ్యపేజీలో

**పేద విద్యార్థుల చదువులకు** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఇందులో భాగంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులు చదువుకునేందుకు అన్ని అవకాశాలు కల్పించింది. గురుకుల పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు మధ్యలో చదువు మానేయకుండా ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సాహం అందించింది. ఆదిలాబాద్ జిల్లాలో ఆరు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ విద్యాలయాలు ఉండగా.. వీటిలో 3,320 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీటిలో ఐదు బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లను అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయగా.. పేద విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించేలా అవకాశం కలిగింది.

- ఆదిలాబాద్, డిసెంబరు 12(నమస్తే తెలంగాణ)